# 9. S బ్లాకు మూలకాలు

## 2 మార్కులు

**1. వాషింగ్‌సోడా, సోడాయాష్‌ల ఫార్ములాలు రాయండి.**

జ. వాషింగ్ సోడా – $Na_2CO_3.10H_2O$; సోడాయాష్ ఫార్ములా –$Na_2CO_3$..

**2. బేకింగ్ సోడా ఫార్ములాను రాసి, దాని ఉపయోగం చెప్పండి.**

జ. బేకింగ్ సోడా –$NaHCO_3$ దీనిని రొట్టెల తయారీలో ఉపయోగిస్తారు.

**3. సోడియమ్ కంటే లిథియమ్ నీటితో జరిపే చర్యాతీక్షణత తక్కువ, కారణాలను తెలపండి.**

జ. లిథియమ్‌కు పరమాణు పరిమాణం తక్కువ మరియు హైడ్రేషన్ శక్తి ఎక్కువ. కావున $Na$ కంటే $Li$ నీటితో జరిపే చర్యా తీక్షణత తక్కువ.

**4. సిమెంట్‌కి జిప్సమ్‌ని ఎందుకు కలుపుతారు ?**

జ. సిమెంట్‌కు జిప్సమ్ కలుపుట వలన సెట్టింగ్ మెమ్మదిగా జరిగి సిమెంట్ తగినంతగా గట్టిపడుతుంది.

**5. సోడియమ్ కార్బొనేట్ ముఖ్య ఉపయోగాలను వివరించండి.**

జ. సోడియమ్ కార్బొనేట్ ముఖ్య ఉపయోగాలు

1) మృదుజలాన్ని తయారుచేయటానికి, నేలను శుభ్రపరచటానికి $NaCO_3$ ను వాడతారు.

2) లాండ్రీలలో $NaCO_3$ ను వాడతారు.

3) గాజు, సబ్బు, బొరాక్స్, కాస్టిక్ సోడాల తయారీలో వాడతారు.

4) కాగితం, రంగులు, వస్త్ర పరిశ్రమలలో వాడతారు.

**6. పొడిసున్నం ముఖ్య ఉపయోగాలను వివరించండి.**

జ. పొడిసున్నం ఉపయోగాలు

1) చక్కెరను శుద్ధి చేయులలో ఉపయోగిస్తారు.

2) రంజన ద్రవ్యాలను తయారుచేయటంలో వాడతారు.

3) సిమెంట్ తయారీలో వాడతారు.

**7. Mg లోహం ముఖ్య ఉపయోగాలను చెప్పండి.**

జ. **Mg** లోహం $Al, Zn, Mn$ మరియు $Sn$ లలో ముఖ్యమైన మిశ్రమ లోహాలను ఏర్పరచును.

- మిల్క్ ఆఫ్ మెగ్నీషియమ్‌ను ఆమ్ల విరోధిగా వాడతారు.
- టూత్‌పేస్టలలో ఉపయోగిస్తారు.
- ఇన్‌సెండియర్ బాంబ్‌లు మరియు సిగ్నలలో **Mg** ని ఉపయోగిస్తారు.
- **Mg** పొడి మరియు రిబ్బన్‌లను ఫ్లాష్ బల్బులలో ఉపయోగిస్తారు.

**8. జీవశాస్త్రంలో Mg పాత్ర ఏమిటి ?**

జ. **జీవశాస్త్రంలో Mg పాత్ర :**

1) జంతు కణాలలో $Mg^{+2}$ అయాన్‌ల గాఢత ఎక్కువగా ఉంటుంది.

2) ఫాస్ఫోహైడ్రోలేజ్‌లు, ఫాస్ఫోట్రాన్స్ ఫరేజ్‌లు వంటి ఎంజైములలో $Mg^{+2}$ ఉంటుంది. ఈ ఎంజైములు $ATP$ చర్యలలో పాల్గొని శక్తిని విడుదలచేస్తాయి.

3) క్లోరోఫిల్ టెల్లలోని ఆకుపచ్చ పదార్ధం. ఇందులో $Mg^{+2}$ ఉంటుంది.

**9. జీవశాస్త్రంలో Ca పాత్ర ఏమిటి ?**

**జ.** జీవశాస్త్రంలో **Ca** పాత్ర :

1) మన శరీరంలో 99% కాల్షియమ్ అయాన్‌లు ఎముకలు మరియు దంతాల తయారీలో ఉపయోగపడతాయి.

2) రక్త స్కందనములో మరియు కణపొర అయాన్ బదిలీ కార్యక్రమంలో ఈ అయాన్ ముఖ్య పాత్ర వహిస్తుంది.

3) కాల్షియమ్ అయాన్‌లు గుండె క్రమంగా కొట్టుకొనే ప్రక్రియలో మరియు కండరాల సంకోచ ప్రక్రియలో కూడా ముఖ్యపాత్రను వహిస్తాయి.

## 4 మార్కులు

**1. సాల్వే పద్ధతిలో $Na_2CO_3$ తయారీలో ఇమిడి ఉన్న చర్యలను చర్చించండి.**

జ. సోడియమ్ కార్బొనేట్‌ను సాధారణంగా సాల్వే పద్ధతిలో తయారు చేస్తారు. ఈ పద్ధతిలో $Na_2CO_3$ ను క్రింది విధంగా తయారు చేస్తారు.

*i)* అమ్మోనియా ద్రావణంలోనికి $CO_2$ వాయువును పంపితే అమ్మోనియం బైకార్బొనేట్ ఏర్పడుతుంది.

$$NH_3 + H_2O + CO_2 \longrightarrow NH_4HCO_3$$

*ii)* ఏర్పడిన అమ్మోనియమ్ బైకార్బొనేట్‌ను సోడియమ్ క్లోరైడ్‌తో చర్య జరిపిస్తే సోడియమ్ బైకార్బొనేట్ ఏర్పడుతుంది.

$$NH_4HCO_3 + NaCl \longrightarrow NH_4Cl + NaHCO_3$$

*iii)* సోడియమ్ బైకార్బొనేట్‌ను వేడిచేస్తే సోడియమ్ కార్బొనేట్ ఏర్పడుతుంది.

$$2NaHCO_3 \xrightarrow{\Delta} Na_2CO_3 + H_2O + CO_2$$

**ధర్మాలు :**

– సోడియమ్ కార్బొనేట్ తెల్లని, స్ఫటిక పదార్థం.

– $Na_2CO_3 . 10H_2O$ ను డెకాహైడ్రేట్ అంచారు. దీనిని వాషింగ్ సోడా అంటారు.

– $373\,K$ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతల వద్ద దీనిని వేడిచేస్తే పూర్తిగా అనార్ధ్రంగా తయారవుతుంది. దీనినే సోడాయాష్ అంటారు.

$$Na_2CO_3.10H_2O \xrightarrow{373K} Na_2CO_3.H_2O + 9H_2O$$

$$Na_2CO_3.H_2O \xrightarrow{>373} Na_2CO_3 + H_2O$$

సోడియాష్

- $Na_2CO_3$ లోని కార్బొనేట్ భాగం నీటిలో జలవిష్లేషణ చెంది క్షార ద్రావణాన్ని ఇస్తుంది.

  $CO_3^2 + H_2O \longrightarrow HCO_3 + OH^-$
- ఇది ఆమ్లాలతో చర్య జరిపి, $CO_2$ వాయువును ఇస్తుంది.

  $Na_2CO_3 + 2HCl \longrightarrow 2NaCl + H_2O + CO_2.$

**2. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ అంటే ఏమిటి ? దానిమీద లఘు వాఖ్యను రాయండి.**

జ. కాల్షియమ్ సల్ఫేట్ హెమిహైడ్రేట్‌ని $\left(CaSO_4, \frac{1}{2}H_2O\right)$ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ అంటారు.

**తయారి :** జిప్సమ్ $CaSO_4.2H_2O$ ని $393K$ వద్ద వేడిచేసి దీనిని తయారు చేస్తారు.

$$2(CaSO_4.2H_2O) \longrightarrow 2(CaSO_4).\ H_2O + 3H_2O$$

$393K$ కంటే అధిక ఉష్ణోగ్రతల వద్ద ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌ను వేడిచేస్తే అనార్ద్ర $CaSO_4$ ఏర్పడుతుంది. దీనినే “డెడ్ బరన్ట్ ప్లాస్టర్” అంటారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌కు తగినంత నీరు కలిపితే ప్లాస్టిక్ పదార్థం లాంటిది ఏర్పడుతుంది. ఈ పదార్థం 5 నుంచి 15 నిమిషాలలో గట్టిపడుతుంది.

**ఉపయోగాలు :**

- దీనిని గృహ నిర్మాణాల్లోను, ప్లాస్టర్‌లోను అతి ఎక్కువగా ఉపయోగిస్తారు.
- ఎముకలు విరిగినా,నొప్పులు పట్టినా శరీర అవయవాలను కదలిక లేకుండా చేయటానికి దీనిని వాడతారు.
- దంతవైద్యంలో దీనిని వాడతారు.

**3. సిమెంట్‌ను గురించి కొన్ని వాక్యాలు రాయండి.**

జ. సిమెంట్ ఒక ముఖ్యమైన నిర్మాణోపయోగకరమైన పదార్థం. దీనిని 1824లో జోసఫ్ అస్పిడిన్ మొట్టమొదటగా ఇంగ్లాండ్‌లో ప్రవేశపెట్టాడు. దీనినే పోర్ట్‌లాండ్ సిమెంట్ అంటారు.

పోర్ట్‌లాండ్ సిమెంట్ సగటు సంఘటనం కింది విధంగా ఉంటుంది.$CaO, 50-60\%,\ SiO_2, 20-25\%,$ $Al_2O_3, 5-10\%,\ MgO, 2-3\%,\ Fe_2O_3, 1-2\%, SO_3, 1-2\%.$

మంచిరకం సిమెంట్‌లో సిలికా $(SiO_2)$కి అల్యూమినా $(Al_2O_3)$కి ఉంటే నిష్పత్తి 2.5 నుంటి 4.0 మధ్యలో ఉండాలి.

బంకమట్టిని సున్నంతో కలిపి బాగా వేడిచేస్తే అవి ద్రవీభవించి, చర్య జరిపి ‘సిమెంట్ క్లింకర్’ను ఏర్పరుస్తాయి. ఈ క్లింకర్‌ను 2-3% జిప్సమ్‌తో కలిపితే సిమెంట్ వస్తుంది.

సిమెంట్‌కు నీటిని కలిపితే గట్టి పదార్థంగా ఏర్పడుతుంది. ఈ ప్రక్రియను ‘సెట్టింగ్ ఆఫ్ సిమెంట్’ అంటారు.

**సిమెంట్ ఉపయోగాలు :**

సిమెంట్‌ను కాంక్రీట్ మరియు ప్రబలిత కాంక్రీట్‌లలో ఉపయోగిస్తారు.

ప్లాస్టరింగ్‌లో ఉపయోగిస్తారు.

వారధులను, డ్యామ్‌లను, భగవంతులను నిర్మించుటకు ఉపయోగిస్తారు.

=o0o=

www.sakshieducation.com